
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY

నంద్యాల

జిల్లా వార్తలు 5

సోమవారం 5 మే 2025

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపర్ పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

కర్నూలు, డోన్, ఆత్మకూరు, కల్లూరు	- 99854 09260
కర్నూలు, కోడుమూరు, నందికొట్కూరు	- 9985411379
ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు	- 9985171793
నంద్యాల, పాణ్యం, ఆళ్ళగడ్డ, బనగానపల్లె	- 9985411377

రోడ్డు భద్రత ఏదీ..?

- రక్తమోడుతున్న రహదారులు
- సిద్ధాపురం, ఎర్రకోట ఘటనల్లో ఏడుగురు మృతి
- ఏప్రిల్ నెలలోనే 15మంది దుర్మరణం
- ప్రకటనలకే పరిమితమైన ప్రమాదాల నివారణ చర్యలు
- వీధిన పడుతున్న కుటుంబాలు



ఇలాగైతే ప్రమాదాలు జరగవా..?: కోడుమూరు వద్ద ఆటోపైన కూర్చొని వెళ్తున్న ప్రయాణికులు

రోడ్డుపైకి వచ్చిన మనిషి సురక్షితంగా ఇంటికి చేరతాడన్న భరోసా నానాటికీ తగ్గిపోతోంది. ఏ మూల మలుపులో ఏ వాహనం వచ్చి ఢీకొడుతుందో.. ఎక్కడ ఏ గుంత నోరుతెరిచి నిలువునా మింగేస్తుందో తెలియని పరిస్థితి. రెప్పపాటులో సంభవిస్తున్న రోడ్డుప్రమాదాలు ఎన్నో కుటుంబాలను అనాథలుగా మార్చేస్తున్నాయి. పోలీసులు, రవాణా శాఖ అధికారులు హడావుడి చేయడం.. ఆ తరువాత షరా మామూలే. రెండు రోజుల వ్యవధిలో ఆత్మకూరు, ఎర్రగోట వద్ద జరిగిన రోడ్డు ప్ర మాదాల్లో ఏడుగురు అనంతలోకాలకు చేరారు. ఏప్రిల్ నెలలోనే సుమారు 15మందిని ప్రమాదం రూపంలో రహదారులు కబళించాయి. ప్రమాదాలను అరికట్టడానికి ప్రయత్నిస్తున్నా.. వైఫల్యం చెందుతున్నారు.

ఈ వైఫల్యానికి కారకులు ఎవరు..? నిత్యం రక్తమోడుతున్న రోడ్ల మూలంగా వీధిన పడుతున్న అభాగ్యులకు అండగా నిలిచేదెవరు? భరించలేని వైద్య ఖర్చులు, ఉపాధి కోల్పోవడంతో క్షతగాత్రులు ఆర్థికంగా చితికిపోతున్నారు. వారిలో అత్యధికులు పేదలు, మధ్యతరగతి ప్రజలే. వారి బాగోగులు చూసేదెవరు..?

ఆ వివరాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.



ఆత్మకూరు మండలం సిద్ధాపురం చెరువుకట్ట వద్ద ప్రమాదానికి కారణమైన వాహనం (ఫైల్)

కర్నూలు, మే 4 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం సిద్ధాపురం చెరువుకట్ట వద్ద కర్నూలు-గుంటూరు వయా ఆత్మకూరు, దోర్నాల జాతీయ రహదారిపై బొలెరో గూడ్స్ వాహనం అదుపుతప్పి పల్టీకొట్టింది. ఈఘటనలో ఆదోని, ఎర్రబాడుకు చెందిన ఐదుగురు మృత్యువాత పడ్డారు. ప్రమాదానికి డ్రైవర్ అజాగ్రత్త, అతివేగం అని ప్రాథమికంగా తేల్చేశారు. అయితే.. రాయలసీమ నుంచి రాజధాని అమరావతికి వెళ్లే కీలకమైన జాతీయ రహదారి సింగిల్ రోడ్డు ఇది. ఎదురుగా వస్తున్న ఓ వాహనానికి సైడ్ ఇవ్వబోతూ రోడ్డు దిగడంతోనే ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తుంది.

- ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట సమీపంలో మలుపు వద్ద సరుకులు రవాణా చేసే అశోక్ లైలాండ్ వాహనం బైక్‌ను ఢీకొట్టడంతో కడిమెట్ల గ్రామం, అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రంకు చెందిన ఇద్దరు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదానికి అతివేగమే కారణమని అంటున్నారు. మలుపు వద్ద స్పీడ్‌బ్రేకర్లు (వేగ నిరోధకాలు) ఏర్పాటు చేయలేదు.. నిర్మాణ లోపాలు కూడా ప్రమాదాలకు కారణమని అంటున్నారు. అతివేగం వల్లనో.. డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనో ప్రమాదాలు జరుగుతున్నాయనడంలో సందేహం లేదు. అయితే.. జాతీయ రహదారుల ప్రమాణాలకు అనుగుణంగా రోడ్లు లేకపోవడం, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటులో అంతులేని అలసత్వం, పాదాచారులు రోడ్డు దాటేందుకు సరైన వసతులు లేకపోవడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎంతసేపు రవాణా శాఖ, పోలీసుల దృష్టంతా జనానికి జరిమానాలు వేయడంపైనే ఉండడంతో 'రహదారి భద్రత నిబంధనల స్ఫూర్తి' ప్రశ్నార్థకంగా మారుతుంది.



ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట సమీపంలో ప్రమాద స్థలంలో మృతదేహాలు(ఫైల్)

మిగతా 7వ పేజీలో

జనవరి నుంచి ఏప్రిల్ వరకు 58 ప్రమాదాలు

జిల్లాలో ఏడాదిలో సగటున 135-145 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, 40-50 మందికిపైగా మృత్యువాత పడితే.. 150మందికి పైగా గాయాలతో బయటపడుతున్నారు. ఈఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు 58 ప్రమాదాలు జరిగాయి. 24 మంది మృతిచెందగా, 110మందికి పైగా గాయపడ్డారని పోలీస్ రికార్డులు ద్వారా తెలుస్తుంది. ఒక్క ఏప్రిల్ నెలలో 10కిపైగా ప్రమాదాలు జరిగాయి. 15 మంది వరకు మృత్యువాత పడ్డారు. రెండు రోజుల్లోనే జరిగిన ఆత్మకూరు, ఎర్రకోట ప్రమాదాల్లో ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. ప్రమాద మృతులంతా పేదలు, మధ్యతరగతి సామాన్య ప్రజలే.

ఆటోలపై నియంత్రణ ఏదీ?

రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే మెజార్టీగా మోటార్‌బైక్, ఆటో ప్రమాదాలే అధికంగా ఉంటున్నాయి. నిబంధనల మేరకు త్రీవీలర్ ఆటోలో డ్రైవర్‌తో పాటు నలుగురు, టాటా ఏసీ (సెవన్ సీటర్) ఆటోలో డ్రైవర్‌తో పాటు ఏడుగురు ప్రయాణికులను మాత్రమే ఎక్కించుకోవాలి. 10నుంచి 25మందికిపైగా ప్రమాణికులను ఎక్కించుకుంటున్నా రవాణా, పోలీస్ శాఖల అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. గూడ్స్ రవాణాచేసే ట్రాలీ ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకోరాదని నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. ఇందుకు విరుద్ధంగా ట్రాలీకి మధ్యలో చెక్కపలక ఏర్పాటుచేసి దాదాపు 25మందికిపైగా ఎక్కించుకుంటున్నారు. ప్రధా నంగా జాతర్లు, వివాహాలు, గ్రామోత్సవాలకు ఇలా తరలిపోతున్నారు. ఎక్కడైనా పోలీసులు, రవాణా అధికారులు ఆపేస్తే, మా వాళ్లే వదిలేయండి.. అని ప్రజాప్రతినిధుల నుంచి ఫోన్లు వస్తుండడంతో చూసీచూడనట్లు వెళ్తున్నామని ఓఅధికారి పేర్కొనడం కొసమెరుపు.



ఆటోలో కిక్కిరిసి కూర్చున్న ప్రయాణీకులు: డ్రైవర్ ఆటో నడిపేదెలా..?

ప్రశాంతంగా ముగిసిన నీట్

32 మంది విద్యార్థుల గైర్హాజరు



పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

నంద్యాల ఎడ్యుకేషన్, మే 4 (ఆంధ్రజ్యోతి): వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ పరీక్ష (నీట్) ఆదివారం నంద్యాలలో ప్రశాంతంగా ముగిసింది. నాలుగు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 1176 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అందులో 1144 మంది హాజరు కాగా కాగా 32 మంది గైర్హాజరయ్యారు. నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రంలో 360 మంది అభ్యర్థులకు గాను 351 మంది, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 216 అభ్యర్థులకు గానూ 211 మంది, టెక్కె ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 360 మంది అభ్యర్థులకు గాను 351 మంది, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరీక్షా కేంద్రంలో 240 మంది అభ్యర్థులకు గాను 231 మంది హాజరయ్యారు. అభ్యర్థులను సునిశిత పరిశీలన తర్వాతనే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. పోలీసులు పకడ్బందీగా తనిఖీలు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్ష జరిగినట్లు నీట్ కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు.

'నీట్'కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

నంద్యాల టౌన్, మే 4 (ఆంధ్రజ్యోతి): నంద్యాల పట్టణంలో ఆదివారం జరిగిన నీట్ పరీక్షలు కట్టదిట్టమైన ఏర్పాట్లతో పరీక్షలు నిర్వహించినట్లు ఏఎస్పీ మందా జావలి ఆల్ఫోన్స్ తెలిపారు. నంద్యాల జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్, బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నీట్ అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఏఎస్పీ భద్రతా ఏర్పాట్లను ఆమె పరిశీలించి సీఐ స్థాయి వారికి అక్కడ విధులు కేటాయించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు ఆలస్యంగా రాకుండా వారిని తనిఖీ చేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశారు. చుట్టుపక్కన పరిసరాల్లో కూడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.



భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏఎస్పీ మందా జావలి ఆల్ఫోన్స్

క్యాంపుల్లో కౌన్సిలర్లు..!

- అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో వేడెక్కిన రాజకీయం
- మున్సిపల్ కౌన్సిలర్ల పాలిట వరం
- లక్షల రూపాయలు డిమాండ్?
- హైదరాబాద్‌లో ఓ వర్గం.. బెంగళూరులో మరో వర్గం?
- హవా నడిపిస్తున్న మహిళా కౌన్సిలర్ల భర్తలు

7

సన్‌డే భగభగలు

- ఉమ్మడి జిల్లాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు
- పాణ్యం మండలంలో 42.66, వెల్దుర్తి మండలంలో 42.45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

నంద్యాల ఎడ్యుకేషన్, మే 4 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆదివారం ఎండలు భగ్గుమన్నాయి. రాష్ట్రంలోనే అనేక చోట్ల వర్షాలు కురిసినప్పటికీ కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మాత్రం భానుడు భగ్గుమన్నాడు. ఉమ్మడి జిల్లాల్లో అత్యధికంగా పాణ్యం మండలం గోనవరంలో 42.66 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నంద్యాలలో 42.07, బనగానపల్లెలో 42.0, జూపాడుబంగ్లా 41.97, దొర్నిపాడు 41.84, గోస్పాడు 41.6, సంజామల 41.59, కోవెలకుంట్ల 41.42, నందికొట్కూరు 41.22, గడివేముల 41.2, ఆళ్లగడ్డ 41.12, బండిఆత్మకూరు 41.06, బేతంచర్ల 41.03, రుద్రవరం 40.97, జోన్ 40.9, శిరువెళ్ల 40.87, కొలిమిగుండ్ల 40.5, నందవరం 40.4, ఓర్వకల్ 40.29, క్రిష్ణగిరి 40.2, దేవనకొండ 39.89, గోనెగండ్ల 39.79, యమ్మిగనూరు 39.7, ఆస్పరి 39.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ సంస్థ వెల్లడించింది.



నిర్మానుష్యంగా నంద్యాలలోని సంజీవ నగర్ ప్రధాన రహదారి

కొత్తపల్లె 40.4, చాగలమర్రి 40.15, అవుకు 39.85, పాములపాడు 39.79 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ సంస్థ వెల్లడించింది.

కర్నూలు జిల్లాలో

కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం కలుగొట్లలో 42.45డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కోడూమూరు 42.4, కర్నూలునగరం 41.42, సి.బెళగల్ 41.09, మంత్రాలయం 40.79, కల్లూరు 40.77, కోసిగి 40.5,

మహానందిలో భక్తుల రద్దీ



దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు

మహానంది, మే 4 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రం ఆదివారం వేలాది మంది భక్తులతో నిండిపోయింది. ఈ సందర్భంగా తెల్లవారుజామున నుంచే ఆలయ ప్రధాన రాజగోపురం వద్ద పరమశివుడి దర్శనం కోసం భక్తులు క్యూలో ఉండటం జరిగింది. వేసవి సెలవులు కావడంతో కుటుంబ సమేతంగా వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు తరలి వచ్చారు. ప్రధాన ఆలయాల్లో క్యూలో నిలబడి మహానందీశ్వరుడికి, కామేశ్వరీదేవికి కాయకర్పూరాలు సమర్పించారు. దేవస్థానానికి వివిధ సేవల ద్వారా రూ.లక్షలాది ఆదాయం వచ్చినట్లు ఏఈవో యర్రమల్ల మధు తెలిపారు.

కోనేరులో పుణ్యస్నానమాచరిస్తున్న భక్తులు




రూ.600 కోట్లు మట్టిపాలు

- ఏడాదిగా నిలిచిపోయిన 'రాయలసీమ ఎత్తిపోతల పథకం' పనులు
- తుప్పుపడుతున్న పరికరాలు
- ఇక్కడి సామగ్రి హంద్రీ నీవాకు తరలింపు
- పనులకు ఇక మంగళమేనా?



మోటార్లను పెట్టేందుకు రింగులు ఏర్పాటు చేసి వదిలేసిన దృశ్యం

జూపాడుబంగ్లా, మే 4 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం ఇప్పటి వరకు ఖర్చు పెట్టిన రూ.600 కోట్లు మట్టిపాలు కానున్నాయి. ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయి. ఇక ముందుకెళ్లే పరిస్థితి కనిపించడంలేదు. వైసీపీ ప్రభుత్వం ఈప్రాజెక్టు కోసం ఖర్చుపెట్టిన డబ్బులు మట్టిపాలేనంటూ చర్చించుకుంటున్నారు. గత వైసీపీ హయాంలో కృష్ణానది నుంచి రాయలసీమ జిల్లాలకు తాగు, సాగునీరు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు శ్రీశైలం జలాశయంలో 800 అడుగుల మేర ఉన్న సమయంలో కూడా నీటిని ఎత్తిపోసుకునేందుకు చేపట్టినదే రాయలసీమ ఎత్తిపోతల పథకం. అప్పట్లో ప్రభుత్వం ఎలాంటి పర్యావరణ అనుమతులు తీసుకోకుండానే హడావుడిగా ప్రారంభించింది. తెలంగాణ ప్రభుత్వం ఎన్నోసార్లు ఆరోపించి చివరికి కోర్టుకు వెళ్లడంతో ఏడాది నుంచి పనులు ఆగిపోయినట్లు తెలుస్తోంది. అప్పట్లో తమను ఎవరు అడ్డుకోలేరనే ధీమాతో ముందుకెళ్లి పనులు చేపట్టారు. రూ.3,200 కోట్ల అంచనాలతో దక్కించుకున్న కాంట్రాక్టు సంస్థ 2022 సంవత్సరం నుంచి ముమ్మరంగా పనులు చేపట్టింది. పథకానికి సంబంధించిన పరికరాలు, మోటార్లు కూడా సరఫరా చేసింది. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సమీపంలో పంప్ హౌస్ నిర్మాణం చేపట్టింది. 12 మోటార్లు అమర్చాలని సిద్ధం చేసింది. పంప్‌హౌస్ నుంచి కృష్ణానదిలోకి ఎనిమిది కిలోమీటర్ల పొడవునా అప్రోచ్ కాల్వను కూడా దాదాపుగా తవ్వింది. దాదాపుగా ప్రాజెక్టుకు ఇప్పటివరకు మొత్తం రూ.600 కోట్లవరకు ఖర్చుపెట్టినట్లు తెలిసింది. ప్రతిరోజు మూడు టీఎంసీల నీటిని ఎత్తిపోయాలనే ఈ పథకం లక్ష్యం పూర్తికాకుండానే ఆగిపోతుందనే అపోహలు లేకపోలేదు. ఇక్కడ దక్కించుకున్న సంస్థ హంద్రీనీవా పనులు దక్కించుకోవడంతో ఇక్కడ ఉన్న మెటీరియల్, కంకరను 10రోజుల నుంచి రాత్రిపూట అక్కడికి తరలిస్తుండటంతో ఎత్తిపోతల పనులు జరగకపోవచ్చన దానికి బలం చేకూరుతోందని తెలుస్తోంది.



పంప్‌హౌస్ నిర్మాణం ఇలా మధ్యలోనే వదిలేసిన దృశ్యం

అధికారుల పర్యవేక్షణ కరువు

రూ. కోట్లు ఖర్చు చేసి పథకం నిర్మాణం కోసం తీసుకొచ్చిన పరికరాలకు రక్షణ కరువైంది. పరికరాలు తుప్పుపడుతున్నాయి. పనులు నిలిచిపోవడంతో అధికారుల పర్యవే క్షణ కూడాలేదని తెలుస్తోంది. అప్రోచ్‌కాల్వ పనులు కూడా శ్రీశైలం జలాశయానికి నీటి మట్టం పూర్తిగా వచ్చినప్పుడు అప్రోచ్ కాల్వకు ఇరువైపులా ఉన్న మట్టికోతకు గురై పూడిక తో నిండిపోతుంది.

కనుమరుగేనా?

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కృష్ణానది-గోదావరి నదుల అనుసంధానంతో పోలవరం-బానకచర్ల ప్రాజెక్టు నిర్మించనుంది. దీంతో రాయలసీమకు తాగు, నీరు అందితే పంటలు పండి ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతాయని ప్రచారం సాగుతోంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే 'రాయలసీమ ఎత్తిపోతల' కనుమరుగు కానుందా అంటూ చర్చించుకుంటున్నారు.



తుప్పుపడుతున్న ఎత్తిపోతలకు సంబంధించిన పరికరాలు

కోర్టు ఆదేశాలతో నిలిచిన పనులు

ప్రాజెక్టు నిర్మాణం కోసం పర్యావరణ అనుమతులు తీసుకోకుండా పనులు చేయకూడదని తెలంగాణ ప్రభుత్వం కోర్టులో పిటిషన్ వేయగా కోర్టు ఆదేశాలతో పనులు నిలిచిపోయాయి. ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన తర్వాతే పనులు చేపట్టడానికి అవకాశం ఉంది. మోటార్లు, పరికరాలు తుప్పుపట్టకుండా జాగ్రత్తగా ఉంచాం.

- వెంకటేశ్వరరెడ్డి, డీఈ, రాయలసీమ ఎత్తిపోతల పథకం

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న సదాశివం

ఆదోనిటౌన్, మే 4 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకుంటామని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం అన్నారు. ఆదివారం ఇందిరానగర్‌లో బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి మనోధైర్యం ఇచ్చారు. మృతులకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండి ఉంటే ఒక్కొక్కరికి రూ.5లక్షలు పార్టీ నుంచి అందించడానికి అవకాశం ఉండేదన్నారు. లేనికారణంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్‌తో మాట్లాడి వారి కుటుంబాలకు ఆర్థికంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. తీవ్రగాయాలతో కర్నూలు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నవారికి మెరుగైన సేవలను అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిసి కోరామన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, కృష్ణారెడ్డి, నాయీ బ్రహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు చిన్నరంగ స్వామి, అధ్యక్షుడు ఈరన్న, నాగరాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి తీవ్ర గాయాలు

కర్నూలు క్రైం/ఆదోని/ఓర్వకల్లు, మే 4 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలివీ.. కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్ర గాయా లయ్యాయి. ఆదివారం రాత్రి సంతోష్‌నగర్ జాతీయ రహదారిపైన కర్నూలు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐగా పనిచేసే రాఘవేంద్ర ప్రసాద్ ముందు వెళ్తున్న లారీని కారుతో ఓవర్‌టెక్ చేయబో యాడు. ఈ క్రమంలో లారీని ఢీకొనడంతో ఆయనకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అలాగే హైదరాబాదు జాతీయ రహదారిపైనే రావూరి గార్డెన్స్ వద్ద కారును లారీ ఢీకొన్న ఘటనలో కారు హంద్రీ బ్రిడ్జిలో పడిపోయింది. అందులో ఉన్న రిటైర్డు మున్సిపల్ ఉద్యోగి శ్రీనివాసనాయుడుకు స్వల్ప గాయాలయ్యాయి. ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

● ఆదోని సిరుగుప్ప ప్రధాన రహదారిలో గజ్జహళ్లి క్రాస్ వద్ద ఆర్టీసీ బస్సు- బైక్ ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయా లయ్యాయి. వివరాల మేరకు.. ఆర్టీసీ బస్సు సిరుగుప్ప నుంచి ఆదోనికి వస్తోంది. పెద్ద హరివాణం నుంచి కర్ణాటక రాష్ట్రం గుడేనూరు గ్రామానికి వెళుతున్న కురువ నాగప్ప అనే వ్యక్తిని బస్సు ఢీకొట్టింది. నాగప్ప తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలుకు తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

● ఓర్వకల్లు మండలంలోని కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి-40పై ఆదివారం సాయంత్రం తిప్పాయపల్లె బస్ స్టేజీ వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలివీ.. హైదరాబాద్ నుంచి నంద్యాల జిల్లా బేతంచెర్లకు ఆల్విన్ లారీ కూల్‌డ్రింక్స్ బాటిళ్లతో వెళ్తుంది. తిప్పాయపల్లె నుంచి ఆటో అడ్డం రావడంతో వాటిని తప్పించబోయి యూటర్న్ వద్ద ఇనుస స్తంభాలను ఢీకొనడంతో ముందుటైర్లు విరిగి పడ్డాయి. క్షణాల్లోనే లారీ రోడ్డుకు అడ్డంగా విరిగి పడింది. డ్రైవర్‌కు తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం టోల్‌గేటు వాహనంలో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

యువకుడి దారుణ హత్య



రమేష్ (ఫైల్)

రుద్రవం మే 4(ఆంధ్రజ్యోతి): రుద్రవరంలో ఓ యువకుడి దారుణ హత్య కలకలం రేపింది. వివరాలివీ.. మండలంలోని పెద్దకంబలూరు గ్రామానికి చెందిన రమేష్ గతేడాది అదే గ్రామానికి చెందిన ఓ బాలికను ప్రేమించి ఇంటి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత తల్లిదండ్రులు ఇరువురి పిలిపించి మందలించి ఎవరి ఇంటికి వారిని తీసుకెళ్లారు. ఆ తర్వాత బాలిక మైనర్ వయసు దాటిపోయిన తర్వాత వేరే వ్యక్తితో వివాహం చేశారు. రమేష్ కూడా నంద్యాలకు చెందిన ఓ యువతిని వివాహం చేసుకున్నాడు. యువతి సోదరుడు అశోక్ రమేష్‌పై కక్ష పెంచుకున్నాడు. ఆరు నెలల క్రితం రమేష్ మిరప కూలీగా గుంటూరు వలస వెళ్లి నెల రోజుల క్రితం తమ స్వగ్రామానికి వచ్చాడు. యువతి సోదరుడు అశోక్‌కు, రమేష్‌కు బాగా పరిచయం కలిగిన ముగ్గురు స్నేహితులతో కలిసి రమేష్ హత్యకు పథకం రచించారు. మద్యం తాగడానికి రావాలని ఆదివారం రాత్రి అశోక్ తన స్నేహితుల ద్వారా రమేష్‌ను రుద్రవరం మండలం అప్పనపల్లె గ్రామ సమీపంలోని వెంగన్న మామిడి చెట్టు వద్దకు రప్పించాడు. అప్పటికే కాపు అశోక్, అతడి స్నేహితులతో కలిసి కత్తితో గొంతు కోసి అక్కడి నుంచి పరారయ్యారు. ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్, శిరివెళ్ల సీఐ దస్తగిరిబాబు తమ ఎస్‌ఐలు వరప్రసాద్, చిన్న పీరయ్యతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. గతంలో రమేష్, అశోక్‌ల మధ్య పలుమార్లు గొడవ కూడా జగిందని పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. రమేష్ భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్యాంపుల్లో కౌన్సిలర్లు..!

● అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో వేడెక్కిన రాజకీయం
● మున్సిపల్ కౌన్సిలర్ల పాలిట వరం
● లక్షల రూపాయలు డిమాండ్?
● హైదరాబాద్‌లో ఓ వర్గం.. బెంగళూరులో మరో వర్గం?
● హవా నడిపిస్తున్న మహిళా కౌన్సిలర్ల భర్తలు



నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయం

నందికొట్కూరు, మే 4 (ఆంధ్రజ్యోతి): నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం క్యాంపు రాజకీయాలకు తెర లేపింది. మున్సిపాలిటీలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం కౌన్సిలర్ల పాలిట వరంగా మారిందన్న చర్చ జరుగుతోంది. నందికొట్కూరు మున్సిపాల్టీలో 29మంది కౌన్సిలర్లు ఉన్నారు. అందులో చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి వర్గంలో ఆయనతో కలిపి 11మంది కౌన్సిలర్లు ఉన్నారు. జాకీర్‌హుస్సేన్ వర్గంలో 16మంది కౌన్సిలర్లు, వైసీపీలో ఇద్దరు కౌన్సిలర్లు ఉన్నారు. ఎవరి వర్గాన్ని వారు కాపాడుకునేందుకు క్యాంపు రాజకీయాలకు తెరతీశారు. చైర్మన్ వర్గంలో ఏడుగురు బెంగళూరుకు వెళ్లగా మరో నలుగురు నందికొట్కూరులోనే ఉన్నట్లు తెలుస్తోంది. జాకీర్‌హుస్సేన్ వర్గంలో ముగ్గురు, నలుగురు మినహా అందరూ హైదరాబాద్‌కు వెళ్లినట్లు సమాచారం. వైసీపీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లలో ఒకరు హైదరాబాదులో ఉండగా, మరొకరు నందికొట్కూరులోనే ఉన్నట్లు తెలుస్తోంది. స్థానికంగా ఉన్న కౌన్సిలర్లు నిరంతర అధినాయకుల పర్యవేక్షణలో ఉన్నట్లు తెలుస్తోంది.

ఫోన్లలోనే బేరసారాలు

క్యాంపులో ఉన్న కౌన్సిలర్లను కూడ తమవైపు మళ్లించుకునేందుకు రెండువర్గాల నాయకులు ఫోన్లలోనే బేరసారాలు కొనసాగి స్తున్నట్లు సమాచారం. తమకు మద్దతు తెలిపితే ఎదుటి వ్యక్తికంటే ఒక లక్ష రూపాయలు ఎక్కువ ఇస్తామంటూ ఓవర్గం నాయకుడికి మద్దతుదారులు కౌన్సిలర్లకు ఫోన్‌లు చేస్తున్నట్లు సమాచారం. అందులో ఒక కౌన్సిలర్ రూ.10లక్షలు ఇస్తే తన మద్దతు తెలుపుతానని మధ్యవర్తులతో చెప్పినట్లు సమాచారం. ఆ మధ్యవర్తులు వైసీపీ నాయకులు కావడం గమనార్హం. దీంతో రెండువర్గాల్లోని కౌన్సిలర్లు భారీగా డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. డబ్బుల కోసమే కొందరు కౌన్సిలర్లు అవిశ్వాసాన్ని తెరపైకి తెచ్చారన్న చర్చ పట్టణంలో జరుగుతోంది.

విలాసాల్లో మహిళా కౌన్సిలర్ల భర్తలు?

నందికొట్కూరు మున్సిపాల్టీలోని 29 కౌన్సిలర్లలో 14 మంది మహిళా కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో ఒకరిద్దరు కౌన్సిలర్ల భర్తలు మినహా మిగిలిన మహిళా కౌన్సిలర్ల భర్తలు భార్యల తరుపున నాయకులు ఏర్పాటు చేసిన క్యాంపులకు వెళ్లారు. మే8న సభకు హాజరు కావాల్సింది మహిళా కౌన్సిలర్లు అయితే వారిస్థానంలో భర్తలు క్యాంపు రాజకీయాల్లో పాల్గొని జల్సా చేస్తున్నారని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

అవోపా సేవా కార్యక్రమాలు అభినందనీయం

● రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్

కర్నూలు కల్చరల్, మే 4 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా) సేవా కార్యక్రమాలు అభినందనీయమని, రాష్ట్రంలోనే కర్నూలు ఆవోపా సేవారంగంలో ముందుందని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. ఆదివారం రాత్రి నగరంలోని సుంకేసుల రోడ్డులోగల ఆవోపా సేవా సదన్‌లో ఆవోపా కర్నూలు శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీజీ వెంకటేశ్ నూతన కార్యవర్గంతో ప్రమాణం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆవోపా నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తోందని అన్నారు. ఆవోపా చేపట్టే సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు. నూతన అధ్యక్షుడిగా డాక్టర్ పి. లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా జీవీ మురళీకృష్ణ, కోశాధికారిగా పి. వెంకటేశ్వర్లు, తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా టీజీ శివరాజ్, ఆవోపా చీఫ్ కన్వీనర్ నాగేశ్వర రావు, రత్నప్రసాద్, యుగంధర్ శెట్టి, మహిళా విభాగం అధ్యక్షురాలు అనిత, సభ్యులు సరిత, శోభారాణి, లక్ష్మీ సుజాత, శ్రీదేవి తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆవోపా సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




టీజీ వెంకటేశ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న అవోపా కార్యవర్గ సభ్యులు

పద్య కవిత్వానికి ఆదరణ అవసరం

● టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య
● 'దేవుడా' పుస్తకావిష్కరణ

కర్నూలు కల్చరల్, మే 4 (ఆంధ్రజ్యోతి): ఆధునిక కాలంలో పద్య కవిత్వానికి ఆదరణ అవసరమని, పద్యం హృద్యంగా సాగిపోయే సజీవ నదిలాంటిదని టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య అన్నారు. ఆదివారం రాత్రి నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో కర్నూలు తెలుగు సారస్వత వైభవం సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ఆచార్య గుబ్బా బాలస్వామి రచించిన 'దేవుడా!' (శతకం) పుస్తక ఆవిష్కరణ సభ నిర్వహించారు. సభలో పుస్తకాన్ని ఆవిష్కరించిన కళారత్న పురస్కార గ్రహీత విద్వాన్ పత్తి ఓబులయ్య మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో పద్యానికి సుస్థిర స్థానం ఉందన్నారు. ఆదికవి నన్నయ్య మొదలు ఆధునిక కవుల వరకు పద్య కవిత్వం రాసి ప్రశంసలు అందుకుంటున్న వారు ఎందరో ఉన్నారని, ఆ దిశగా పుస్తక రచయిత గుబ్బా బాలస్వామి మంచి పుస్తకాన్ని తీసుకువచ్చారని తెలిపారు. యోగి వేమన లాంటి మహనీయుల పద్యాలు నేటికీ ప్రజల నోళ్లలో నానుతుండటం పద్యానికి ఉన్న విశిష్టతను చాటి చెబుతోందని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన గౌరెడ్డి హరిశ్చంద్రారెడ్డి మాట్లాడుతూ రచనలకు సామాజిక ప్రయోజనం ముఖ్యమని, భవిషత్ తరాలకు సందేశాన్ని ఇచ్చేలా రచనలు అవసరమని చెప్పారు. కవయిత్రి కర్నాటి చంద్రమౌళిని పుస్తక సమీక్ష చేసిన ఈ సభలో పుస్తక రచయిత ఆచార్య గుబ్బా బాలస్వామి మాట్లాడుతూ తన 70ఏళ్ల వయసులో చందస్సు నేర్చుకొని పద్యాలు రాస్తున్నానని, ఇది తన మూడో పుస్తకమని చెప్పారు. సభలో జంధ్యాల రఘుబాబు, డాక్టర్ రాధాశ్రీ, ఆరేపల్లి వరలక్ష్మమ్మ, ముద్రిక భాస్కర్ పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పత్తి ఓబులయ్య, సాహితీవేత్తలు

ఒక్కటైన 55 జంటలు

● పెద్దహరివాణంలో ఘనంగా సామూహిక వివాహాలు

ఆదోని రూరల్, మే 4(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా ఆదోని మండలంలోని పెద్దహరివాణంలో పదకొండేళ్లకోసారి జరిగే గర్జలింగేశ్వర స్వామి మహోత్సవాల్లో భాగంగా దేవస్థానం తరఫున ఆదివారం సామూహిక వివాహాలు చేశారు. ఈ సందర్భంగా 55 జంటలు ఒక్కటయ్యాయి. ముందుగానే దరఖాస్తు చేసుకోవడంతో వధూవరులకు దుస్తులు, వధువులకు కాళ్ల మెట్టెలు అందజేశారు. శుభ ముహూర్తం ఉదయం 10:30 గంటల సమయంలో అర్చకులు వధూవరుల బంధువుల మధ్య సామూహిక వివాహాలను ఘనంగా జరిపించారు.



సామూహిక వివాహాల్లో ఒక్కటైన వధూవరులు

గోశాలకు విరాళం

మంత్రాలయం, మే 4(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి బెంగుళూరుకు చెందిన సరోజ అనే భక్తురాలు రూ.లక్ష గోశాలకు విరాళంగా ఇచ్చినట్లు మఠం ఏఏవో మాధవశెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి, సురేష్ కోణాపూర్ తెలిపారు. ఆదివారం కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని రూ.లక్ష నగదును విరాళం ఇచ్చినట్లు తెలిపారు. విరాళం ఇచ్చిన దాత కుటుంబానికి పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు రాఘవేంద్ర స్వామి మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదంఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో శ్రీపాదాచార్, అనంతపురాణిక్, జేపీ స్వామి పాల్గొన్నారు.

సీతారామ్‌నగర్‌లో చైన్ స్నాచింగ్

కర్నూలు క్రైం, మే 4 (ఆంధ్రజ్యోతి): నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో సీతారామ్‌నగర్‌లో చైన్‌స్నాచింగ్ జరిగింది. గ్రేసీ మైఖేల్ అనే వృద్ధురాలు ఆదివారం రాత్రి తన ఇంటికి సమీపంలో వాకింగ్ చేస్తుండగా.. మోటారు సైకిల్‌పై వచ్చిన ఓఆగంతకుడు రైల్వేస్టేషన్‌కు దారి ఎటూ అంటూ అడిగాడు. ఆమె సమాధానం చెప్పేలోగా ఆమె మెడలోని గొలుసును పట్టుకుని తెంపే ప్రయత్నం చేశాడు. బాధితురాలు అప్రమత్తమై తన చైన్‌ను గట్టిగా పట్టుకుని ఆగంతకుని ముఖానికి ఉన్న మాస్కును తీయబోయింది. దీంతో ఆగంతకుడు తనచేతికి తెగి వచ్చిన చైన్‌తో పరారయ్యాడు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి విచారించారు. సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించారు.

చికిత్స పొందుతూ మృతి

ఆస్పరి, మే 4 (ఆంధ్రజ్యోతి): ఆటో, స్కూటరు ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. శనివారం పత్తికొండ రోడ్డు వైపు ప్రమాదం చోటు చేసుకుంది. ఆటోలో ప్రయాణిస్తున్న కోసిగమ్మ (52) అక్కడికక్కడే మృతిచెందగా, బిహార్ కి చెందిన మహమ్మద్ జాకీర్ (19) గాయాల పాలయ్యాడు. చికిత్స నిమిత్తం హైదరాబాదుకు తరలించారు. ఆదివారం చికిత్స పొందుతూ జాకీర్ మృతి చెందినట్లు సీఐ మస్తాన్ వలి తెలిపారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచి ఆఫీస్ : యు కాన్ షాపి కాంప్లెక్స్, షాపు నెం. 2,3,4, న్యూ ఆర్‌టిసి బస్టాప్ ఎదురుగా, బళ్ళారి రోడ్, కర్నూలు, ఎపి. సెల్: 70758 11193, సిటీ ప్రెస్ కాంపౌండ్, జి.హెచ్. రోడ్డు, ఇండియన్ బ్యాంక్ ఎదురు, ఆదోని. సెల్ : 7995399957, 1వ ఫ్లోర్, కొత్తపేట, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ ఎదురు, డోన్, కర్నూలు జిల్లా. సెల్ : 79953 99942, ఫస్ట్ ఫ్లోర్, ఆదోని బైపాస్ రోడ్డు, తిప్పన్న గౌడ్ కాంప్లెక్స్, ఎమ్మిగనూరు. సెల్: 8712602453 , ఫస్ట్ ఫ్లోర్, ఆగ్రా స్వీట్ షాప్ పైన, చందన బ్రదర్స్ బోర్డ్ దగ్గర, సంజీవ నగర్, నంద్యాల. సెల్: 76809 39298
బంగారం వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 17-05-2025 ఉ. గం. 10-30 ని.లకు మా 2వ ఫ్లోర్, సుభాష్ రోడ్డు, క్లాక్ టవర్ దగ్గర, అనంతపురం ఆక్షన్ ఐసీచార్, కె. శివ ప్రసాద్, సెల్ : 8712444616, నందు 2686.12 గ్రాముల వస్తువులు కుదువపెట్టిన పాత బంగారం నగలు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు. అప్పులు తీసుకున్న వారందరికి మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచినవారు. తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంట తీసుకునిరావలి. సెక్యూరిటి డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనలు కొరకు దయచేసి విజయవాడ లోని మా హెడ్ ఆఫీసులో సంప్రదించగలరు.
ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గ ఫైనాన్స్ లిమిటెడ్
H.O : 100 అ. రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7. సెల్ : 87124 44616



HOUSE FOR SALE
House No: 10/123A, Krishna Nagar, Kurnool. 518002. Contact: P.Sankar, Cell Number: 94403 74905.
AJL-229245

ముస్లీం వివాహ సంబంధాలు
బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. స్టార్ మ్యారేజ్ బ్యూరో, నంద్యాల జిల్లా. సెల్ : 87908 44959.(2వ సంబంధాలు కలవు)
AJL-236385

WANTED
కర్నూలులోని క్యాడెట్స్ డిఫెన్స్ అకాడమిలో పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానంతో అనుభవం కలిగిన లేడి టెలికాలర్స్ మరియు టైపిస్ట్ కావలెను. విద్యార్హత Inter to Degree సంప్ర: సెల్: 9491408359, 9848806434.
AJL-236511

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును. (రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237527

కార్పెంటర్స్ కావలెను
కడప టౌన్‌లో ఫర్నిచర్ వర్క్స్ చేయుటకు అనుభవంగల వర్కర్స్ కావలెను. వసతి కల్పించబడును. సంప్ర : 70137 33146
Ajc-000

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ / యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ ప్రతిరోజు చిన్న ప్రకటన పెద్ద స్పందన Contact: 99854 11369



రోడ్డు భద్రత ఏదీ..?



5వ పేజీ తరువాయి

ప్రమాదాలు ఎక్కడ జరిగినా రోడ్లు భవనాలు శాఖ ఇంజనీరు, రోడ్డు రవాణా శాఖ ఎంవీఐ, పోలీస్ అధికారి ఈముగ్గురు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. ప్రమాదానికి రోడ్డు నిర్మాణ లోపమా..? వాహన కండిషన్ లోపమా..? మానవ తప్పిదమా..? నిర్లక్ష్యమా..? త్రీమెన్ కమిటీ స్పష్టమైన వివరాలతో నివేదిక ఇవ్వాలి. ప్రతి నెల జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే జిల్లా 'రోడ్డు సేఫ్టీ కమిటీ' సమీక్షించాలి. రహదారి డిజైన్ లోపం వల్లనే ప్రమాదం జరిగి ఉంటే తక్షణమే మరమ్మతులు చేయాలి. జాతీయ రహదారులకు అయితే రూ.10లక్షల వరకు నిధులు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) పీడీనే మంజూరు చేయవచ్చు. జిల్లా, రాష్ట్ర రహదారులకు అయితే ప్రతిపాదనలు పంపితే ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. ఇప్పటి వరకు రహదారి భద్రతా సమీక్షలు నామమాత్రంగానే జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి.

ఆర్థికంగా చితికిపోతున్న అభాగ్యులు

నందవరం మండలం మాచాపురం గ్రామానికి చెందిన ఓ యువ రైతు ఎమ్మిగనూరులో పని ముగించుకొని మోటార్‌బైక్‌పై తిరుగు ప్రయాణమయ్యాడు. పట్టణ శివారులో ముగతి వ్యవసాయ క్షేత్రం వద్ద ఆటో ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా.. యువరైతు తలకు తీవ్రమైన గాయాలకు గురికాగా.. చికిత్స కోసం కర్నూలు నగరంలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. రూ.36లక్షలు అప్పులు చేసి ఖర్చుచేశారు. అయినా బతికాడా అంటే అదీ లేదు. రెండు నెలలకే మృత్యుఒడి చేరారు. ఇలాంటి వారెందరో. ప్రమాదాల్లో గాయపడిన బాధితులు భరించలేని వైద్యఖర్చులు, నెలల తరబడి ఉపాధి అవకాశాలు కోల్పోతూ ఆర్థికంగా చితికిపోతున్నారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల మూలంగా ప్రతి ఏటా దేశం జీడీపీలో 3.14 శాతం నష్టపోతున్నామని ఓ జాతీయ సంస్థ సర్వేలో వెల్లడైనట్లు తెలుస్తుంది. బాధిత కుటుంబాలు ఇంటి పెద్దదిక్కును కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు.

ఏప్రిల్‌లో జరిగిన ప్రమాదాలు కొన్ని

● ఏప్రిల్ 1వ తేదీన గూడూరు మండలం కె.నాగులాపురం వద్ద లల్లు యాదవ్(34), 6న ఎమ్మిగనూరు మండలం కోటేకల్లు క్రాస్‌వద్ద దుద్దికి చెందిన ప్రహ్లద్(30), 11న కోడుమూరు మండలం పులకుర్తి వద్ద గోనేగండ్ల మండలానికి చెందిన హర్ష (20), జయరాజ్ (24), 14న మండల కేంద్రం వెల్దుర్తి వద్ద నేషనల్ హైవేలో రిషికుమార్ (14) రోడ్డు పమాదంలో మృతి చెందారు.

● ఏప్రిల్ 15న కర్నూలు నగరం వై జంక్షన్ వద్ద మహేశ్వరరెడ్డి (44), 17న కోడుమూరు మండలం వర్కూరు సమీపంలో వడ్డే వెంకటరమణ (45), 22న ఆలూరు మండలం పెద్ద హోతూరు వద్ద తండ్రి, కూతరు ఈరన్న, శ్రావణి(14), 28న పెద్దకడుబూరు మండలం హనుమాపురం వద్ద సుమతి(45), 30న కర్నూలు నగరం బళ్లారి చౌరస్తా వద్ద జరిగిన ప్రమాదంలో పరశురాముడు(26) మృతి చెందారు. మెజార్టీగా ఆటో, బైక్ ప్రమాదాలే ఉన్నాయి.

● మే 2న ఆత్మకూరు ప్రమాదంలో ఆదోని, ఎర్రబాడుకు చెందిన గిడ్డయ్య (42), శశికళ (40), లక్ష్మి (28), చంద్రమ్మ (31), కుమార్ (15) మృతి చెందారు. 3న ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట వద్ద జరిగిన ప్రమాదంలో కేశన్న (32), రజాక్ (35) దుర్మరణం పాలైయ్యారు. ఈ రెండు ప్రమాదాల్లో మృతుల కుటుంబాలు రెక్కాడితే తప్పా పూటగడవని పేదలే.

మూడేళ్లలో జరిగిన ప్రమాదాలు

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు	గాయపడివారు
2023	135	41	119
2024	142	49	153
2025	61	31	131
మే 4 వరకు			

తక్షణమే మరమ్మతులు చేయిస్తాం

జిల్లాలో ఎక్కడ ప్రమాదం జరిగినా ఆర్అండ్‌బీ ఇంజనీరు, ఎంవీఐ, పోలీస్ అధికారి ముగ్గురు ఘటనాస్థలిని పరిశీలించి ప్రమాదానికి కారణాలపై నివేదిక ఇస్తారు. నెలనెల రోడ్ సేఫ్టీపై సమీక్షా చేస్తారు. రహదారి డిజైన్ లోపం వల్లనో, ఇతర రోడ్డు మరమ్మతుల కారణంగానో ప్రమాదం జరిగిందని తెలితే తక్షణమే మరమ్మతులు చేయిస్తాం. రహదారి భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తాం.

- పి.మహేశ్వరరెడ్డి, ఎస్ఈ, రోడ్లు భవనాలు శాఖ, కర్నూలు

అవగాహన కల్పిస్తున్నాం

రోడ్డు ప్రమాదాల నివారణపై వాహనదారులు, డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నాం. మెజార్టీ ప్రమాదాలు వెమరపాటు వల్ల జరుగుతున్నవే. రెప్పపాటులో ప్రాణాలు కోల్పోతున్నారు. కర్నూలు-కోడుమూరు రహదారిలో ప్రమాద సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు జరిగినట్లు గుర్తించాం. తక్షణమే వాటిని ఏర్పాటు చేస్తాం.

- బాబుప్రసాద్, డీఎస్పీ, కర్నూలు

దూదేకుల సంక్షేమానికి కృషి చేస్తాం



సమావేశంలో పాల్గొన్న దూదేకుల సంఘం నాయకులు

నంద్యాల రూరల్, మే 4 (ఆంధ్రజ్యోతి): దూదేకుల సంక్షేమానికి కృషి చేస్తామని ప్రముఖ వైద్యుడు డాక్టర్ బాబన్ అన్నారు. ఆదివారం స్థానిక గురురాజా పాఠశాలలో దూదేకుల నూర్ బాషా సంఘం రాష్ట్ర స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సిద్దయ్య, కన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంఘం ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం నంద్యాల జిల్లా ఉద్యోగ నూతన సంఘం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా మౌలాలి, దస్తగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జమాల్‌బాషా, కోశాధికారిగా అబ్దుల్ జలీల్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అనుభవంలో ఉన్న రైతులకే హక్కులు కల్పించాలి

పాములపాడు, మే 4 (ఆంధ్రజ్యోతి): అసైన్డ్ భూములను అనుభవంలో ఉన్న రైతులకే పట్టాలు ఇచ్చి, సర్వ హక్కులు కల్పించాలని రైతులు మన్నెం పుల్లయ్య, పెద్ద వెంకటేశ్వరరావు, రాజు, శ్రీనివాసులు, శేఖర్, మల్లికార్జు డిమాండ్ చేశారు. ఆదివారం పాములపాడులో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు సాగు చేసుకొంటున్న అసైన్డ్ భూములకు సంబంధించి డీ ఫారం పట్టా అందించారన్నారు. ఈ పట్టదారులను, వారి వారసులను ఫ్రీ హోల్డ్ కింద ఆన్‌లైన్‌లో నమోదు చేశారన్నారు. ప్రభుత్వం పునరాలోచించి అనుభవంలో ఉన్న రైతులకు ఫ్రీ హోల్డ్ తీసేసి సర్వహక్కులు కల్పించాలని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు వినతి పత్రం ఇచ్చామని, త్రీమెన్ కమిటీ సభ్యుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



బోర్‌వెల్ వాహనానికి పూజ చేసి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

ఆత్మకూరు, మే 4(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కోఆప్షన్ సభ్యులు ఎంఎ.రషీద్, టీడీపీ పట్టణాధ్యక్షులు జెట్టి వేణుగోపాల్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని ఇస్లాంపేటలో తాగునీటి సమస్య పరిష్కారంలో భాగంగా వేయనున్న బోరువెల్ వాహనానికి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో రూ.10లక్షల నిధులతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న ఏరియాల్లో బోరుబావులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో సిద్దేపల్లి రస్తా సమీపంలో గల మంచినీళ్ల బావి వద్ద మూడు బోర్లు, వడ్లరామాపురం రస్తాలో మంచినీళ్ల బావి వద్ద రెండు బోర్లు, గరీబ్‌నగర్‌లో మరో రెండు బోర్ల చొప్పున మొత్తం ఏడు బోరుబావులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆయా బోర్ల ద్వారా తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ వెన్నా శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఏఈ అయూబ్, వాటర్ మెన్ ప్రసాద్, రాజేష్ ఉన్నారు.

నేటి నుంచి వాసవీమాత జయంతి ఉత్సవాలు



ఉత్సవాల కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

నంద్యాల కల్చరల్, మే 4(ఆంధ్రజ్యోతి): నూనెపల్లె వాసవీ కన్యకపరమేశ్వరీ దేవస్థానంలో నేటి నుంచి వాసవీమాత అమ్మవారి జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సోమవారం వాసవీ మాతకు శివాలయం నుంచి కుంభాలతో జలాన్ని తీసుకొన్ని వచ్చి ప్రత్యేక పూజలు చేయనున్నారు. మంగళవారం చండీహోమం, బిల్వార్చన, సుదర్శన, దీక్షా,లక్ష్మీనారాయణ, నవగ్రహ, హో మాలు నిర్వహించనున్నారు. 7న బుధవారం అమ్మవారికి 108 కలశాలతో మహాకుంభాభిషేకం, శిఖరానికి సహస్రఘట్టాభిషేకం, హోమా లు సాయంత్రం అమ్మవారి గ్రామోత్సవంతో పాటు దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వాసవీసేవా సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

నంద్యాల టౌన్, మే 4 (ఆంధ్రజ్యోతి): రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన నంద్యాల- పాణ్యం రైల్వే స్టేషన్ మధ్య చోటు చేసుకున్నది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి ఓ వ్యక్తి రైలు పట్టాలపైకి రావడం.. అదే సమయంలో రైలు వచ్చి ఢీకొనడంతో గాయాలయ్యాయి. గుర్తించిన పోలీసులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కోలుకోలేక మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు కషాయపు రంగు షర్టు, పంచా సుమారుగా 5.6 అడుగుల ఎత్తు ఉన్నాడని తెలిపారు. పూర్తి సమాచారం కోసం రైల్వే పోలీసులను సంప్రదించాలన్నారు.



కుందూ బ్రిడ్జిపై గుంతలు



కంకర తేలిన నందమూరి నగర్ రోడ్డు

రహదారుణాలు

- అడుగడుగునా గుంతలు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

నంద్యాల మున్సిపాలిటీ మే 4(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని శివారు కాలనీల్లో ఉన్న రహదారులు అధ్వానంగా ఉన్నాయి. అడుగడుగునా గుంతలు పడ్డాయి. ఈ రహదారులపై ప్రయాణం నరకాన్ని తలపిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. నందమూరి నగర్, వైఎస్ఆర్ నగర్‌కు వెళ్లే రహదారి పలు చోట్ల తారు కొట్టుకుపోయి కంకర తేలింది. కుందూ బ్రిడ్జి నుంచి నందమూరి నగర్ మలుపు వరకు అడుగడుగునా గుంతలు పడ్డాయి. గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండడంతో గుంతలు కనపడక ప్రమాదాలకు గురవుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు కూడా అధికమయ్యాయి. రహదారులకు మరమ్మతులు చేపట్టాలని అనేక సార్లు అధికారులను కోరినా పట్టించుకునే వారే కరువయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



అధ్వానంగా వైఎస్ఆర్ నగర్ రహదారి

ముగిసిన ఆత్మకూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ



ఏపీఎల్ టోర్నీ విజేతకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఆత్మకూరు, మే 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానం వేదికగా ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26నుంచి ప్రారంభమైన ఆత్మకూరు ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) క్రికెట్ టోర్నీ ఆదివారంతో ముగిసింది. చివరి రోజు ఆత్మకూరు గ్లాడియేటర్, ఆత్మకూరు లయన్స్ జట్ల మధ్య హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో గ్లాడియేటర్ జట్టు విన్నర్‌గా, లయన్స్ జట్టు రన్నర్‌గా నిలిచింది. గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ.50వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30వేల నగదుతో పాటు షీల్డ్‌లను ప్రముఖ వైద్యులు ప్రసన్నలక్ష్మీ, మన్సూర్‌బాషా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి దోహదపడతాయన్నారు. విద్యార్థి దశ నుంచే పిల్లలు ఆటలపై ఆసక్తి కనబర్చాలని సూచించారు. క్రీడాకారులు గెలుపోటములను పక్కనపెట్టి క్రీడాస్ఫూర్తితో మెలగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా క్రీడలు వ్యక్తుల మధ్యతో పాటు ప్రాంతాల మధ్య స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఉపకరించాలన్నారు. కాగా క్రీడాకారులను ప్రోత్సహించేలా ప్రభుత్వం విద్య, ఉద్యోగ అవకాశాల్లో మూడు శాతం రిజర్వేషన్లను కల్పించిందని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ వస్సీల్ మున్నా, చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ తాజుద్దిన్, స్టేడియం ఇన్‌చార్జి జునైద్‌బాషా ఉన్నారు.



ప్రత్యేక అలంకరణలో సాయిబాబా



శ్రీలక్ష్మీ సమేత అశ్వర్థ నారాయణ కల్యాణం జరిపించిన దృశ్యం



పీఠాధిపతి స్వామి శంకరానందగిరికి స్వాగతం పలుకుతున్న అర్చకులు

వైభవంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

ఆత్మకూరు, మే 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సాయిబాబానగర్‌లో వెలసిన షిర్డీ సాయిబాబా ఆలయ 22వ వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి గోపూజ, గణపతిపూజ, పుణ్యాహవచనము, నవగ్రహ,వాస్తు, కలశారాధాన, మూలమంత్రజపము వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే మూల విరాట్‌కు అష్టోత్తర కలశాభిషేకం, సుదర్శనహోమం, కుబేర పాశుపత మూలమంత్ర హోమాన్ని గావించారు. సాయిబాబా విగ్రహానికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అదేవిధంగా బేతంచెర్ల మండలంలోని బుక్కాపురం గ్రామంలో గల శ్రీలలితా పీఠం పీఠాధిపతి స్వామి శంకరానందగిరి చేతుల మీదుగా దత్తాత్రేయ, నంది విగ్రహాల పునఃప్రతిష్టా కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే శ్రీలక్ష్మీ సమేత అశ్వర్థ నారాయణ కల్యాణాన్ని జరిపించారు.

ఘనంగా గంగా వార్షిక పుష్కరోత్సవం



మహానందిలో గంగాదేవికి పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు



మహానంది రుద్రగుండం కోనేరులో పూజలు నిర్వహిస్తున్న ఏఈవో మధు

మహానంది, మే 4 (ఆంధ్రజ్యోతి): వైశాఖ శుద్ధ సప్తమిని పురస్కరించుకొని ఆదివారం ఉదయం మహానంది క్షేత్రంలో గంగాదేవికి వార్షిక పుష్కరోత్సవం పూజలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవమూర్తుల విగ్రహాలను ఆలయ ప్రధాన రాజగోపురం వద్దకు తీసుకొచ్చి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రుద్రగుండం కోనేరులో గంగాదేవి ఉత్సవమూర్తి విగ్రహానికి వేదపండితులు అభిషేకం, హారతులతో పాటు సంకల్ప స్నానం పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రుద్రగుండం కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించారు. కార్యక్రమంలో ఏఈవో యర్రమల్ల మధు, పర్యవేక్షకుడు శశిధర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

-ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



గాజులపల్లి ఆర్ఎస్‌లో చంద్రన్న బీమా పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

మహానంది, మే 4 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మహానంది మండలం గాజులపల్లి ఆర్ఎస్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన టీడీపీ కార్యకర్త నాగరాజు కుటుంబానికి చంద్రన్న బీమా కింద మంజూరైన రూ. ఐదు లక్షల నగదును ఆదివారం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు తమ నాయకుడు చంద్రబాబునాయిడు నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గాజులపల్లి ఆర్ఎస్ సర్పంచ్ అస్లాంబాషా, మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ పాణ్యం ప్రసాదరావు, టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ యువత కార్యదర్శి చింతం క్రాంతికుమార్ యాదవ్, ఆర్ఎస్ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ దస్తగిరితో మండలంలోని టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దర్గా అభివృద్ధికి పాటుపడతా: ఎమ్మెల్యే

వెలుగోడు , మే 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ప్రముఖ రోఖియాబీ దర్గా అభివృద్ధికి పాటు పడతానని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. రోఖీయాబీ దర్గా ఉరుసును పురస్కరించుకొని ఆదివారం దర్గాను సందర్శించారు. దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా కమిటీ నిర్వాహకులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు అబ్దుల్‌కలాం, ఖలీల్, హిదాయత్, రసూల్, హంజా, అమీద్‌అలీఖాన్, రఘుస్వామిరెడ్డి, శంకర్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో నేడు వినతుల స్వీకరణ

నంద్యాల నూనెపల్లె, మే 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సెంటినరీ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా సోమవారం వినతులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ రాజకుమారి ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యక్రమం ఉదయం 9-30 గంటనుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటుందన్నారు. జిల్లా అధికారులందరూ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. నియోజకవర్గం, డివిజన్ స్థాయిలో ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కుక్కల దాడిలో జింక మృతి

మిడుతూరు, మే 4(ఆంధ్రజ్యోతి): కుక్కల దాడిలో జింక మృతి చెందింది. ఈఘటన మిడుతూరుకు సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. కుక్కల దాడిలో జింక మృతిచెందినట్లు స్థానికులు గుర్తించారు. ఈవిషయంపై డీఆర్‌వో జహాన్ తహేర్‌ను వివరణ కోరగా కుక్కల దాడికి జింక మృతి చెందినట్లు తెలిపారు.

తాగునీటి మోటార్ కేబుల్ చోరీ

మిడుతూరు, మే 4(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పైపాలెం గ్రామంలో తాగునీటి బోరుకు సంబంధించిన మోటార్ కేబుల్ చోరీ అయినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్షావలి తెలిపారు. గ్రామంలోని జగనన్న కాలనీలో ఉన్న తాగునీటి బోరు మరమ్మతులకు గురైంది. మెకానిక్ ద్వారా బోరు రిపేరు చేసేందుకు పైపులను బయటకు తీసి మోటారును నందికొట్కూరుకు తరలించినట్లు తెలిపారు. మోటారు రిపేరు అయిన తరువాత అక్కడికి వెళ్లి చూడగా మోటారు కేబుల్ వైర్ గుర్తుతెలియని దుండగులు అపహరించినట్లు ఆయన తెలిపారు.

ప్రత్యేక ఆధార్ క్యాంపులు

పాములపాడు, మే 4 (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల మొదటి విడతగా 5న వాణాల, 6న మద్దూరు, 7న, మిట్టకందాల, 8న పాములపాడు గ్రామాలలోని సచివాలయాల వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 2వ విడత 12న జూటూరు 2, 13న జూటూరు 1, 14న పాములపాడు, 15న ఎర్రగూడూరు గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు. ఆధార్ కేంద్రాల సేవలను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

కొత్తపల్లి: మండలంలోని ఎంపిక చేసిన ఆయా ఆధార్ సెంటర్లలో ఈ నెల 5 నుంచి 8వరకు ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో మేరీ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఆదివారం ఎంపీడీవో మాట్లాడుతూ నందికుంట గ్రామ సచివాలయంలోని లొకేషన్ ఆధార్ సెంటరులో 5న ఎదురుపాడు, 6న కొక్కెరంచ, 7న దుద్యాల, 8న నందికుంట సెంటరులో మొబైల్ ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అలాగే గోకవరం సచివాలయంలో 5వ తేదీ ఎర్రమటం, 6న మునలిమడుగు, 7, 8తేదీల్లో గోకవరం సంబంధించిన స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో కోరారు. ఈ క్యాంపులలో సంబంధిత సిబ్బందికి కూడా పంచాయతీ కార్యదర్శులకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి



రైతు సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి రాజశేఖర్

ఆత్మకూరు, మే 4(ఆంధ్రజ్యోతి): కార్మిక, కర్షకులు తమ హక్కుల కోసం మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్‌నాయక్ అన్నారు. ఆదివారం మేడే ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ట్రాలీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, ఉద్యోగస్తులు తమ హక్కులను పోరాడి సాధించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 44కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కార్మిక కోడ్‌లను అమలు చేయాలని అన్నారు. అనంతరం మహిళలకు మ్యూజిక్ చైర్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు భాస్కర్, మాబాషా, సద్దాం, శ్రీను, కలిముల్లా, జబివుల్లా, ఫరూక్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గురువులతో పూర్వ విద్యార్థులు

బండి ఆత్మకూరు, మే 4(ఆంధ్రజ్యోతి): పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాల మధ్య మధ్య సాగింది. ఆదివారం బండి ఆత్మకూరు హైస్కూల్ ఆవణంలో అదే స్కూల్‌లో 1988-89లో విద్యాభ్యాసం చేసిన 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా గురువులైన నాగిరెడ్డి, రంగారెడ్డి, ప్రభాకర్, పార్వతీదేవి, నాగేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డిలను విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలనాడు ఆడిన ఆటలను, పాటలను, అల్లరిని నెమరేసుకొని, కోల్పోయిన స్నేహితులను, గురువులను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నాగయ్యశెట్టి, నాగేశ్వరరెడ్డి, రమణయ్య, చౌడయ్య, రామచంద్రారెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

ఎస్సార్బీసీ కార్యాలయాలకు నీటి ఇక్కట్లు

- మున్సిపల్ ట్యాంకర్లే దిక్కు
- నీటి సమస్యను తీర్చాలని ఉద్యోగుల వేడుకోలు

నంద్యాల మున్సిపాలిటీ మే 4(ఆంధ్రజ్యోతి): వేలాది ఎకరాలకు సాగు, తాగు నీరు అందించే ఎస్సార్బీసీ కాలనీ (శ్రీశైలం కుడిగట్టు కాలువ) నీటి ఎద్దడితో విలవిలలాడుతోంది. నీటి ఎద్దడి కారణంగా కాలనీలో ఉన్న 300 మందికి పైగా ఉద్యోగులు కాలకృత్యాలు సైతం తీర్చుకోవాలన్నా దిక్కులు చూసే దుస్థితి నెలకొంది.

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో...

ఎస్సార్బీసీ కాలనీ జిల్లా కేంద్రం నంద్యాలకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. 1989లో ఈ కాలనీ ఏర్పాటు అయింది. ప్రారంభంలో రెండుకాలనీలుగా 50ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడింది. 25 సంవత్సరాలకు పైగా వందలాది మంది ఉద్యోగులతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుభిక్షంగా ఉండేది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావటంతో పాటు పలువురు ఉద్యోగులు ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి కాలనీ నిర్వాహణ అధ్వానంగా మారింది.

టిడ్కో నిర్మాణంతో: కాలనీకి నీటి సరఫరా చేసే పైప్‌లైన్ టిడ్కో గృహాల నిర్మాణ సమయంలో వంద మీటర్ల మేర దెబ్బ తినింది. దీంతో కాలనీలో సర్కిల్-1, సర్కిల్-2తో పాటు నంద్యాల, గోరుకల్లు, కాడా, క్వాలిటీ డివిజన్లు, పలు సబ్ డివిజన్ల ఉద్యోగులకు నీటి కష్టాలు మొదలయ్యాయి. తాము ఎదుర్కొంటున్న సమస్య ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కావడం లేదని పేరు చెప్పుకోవటానికి ఇష్టపడని కొందరు మహిళా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.



నంద్యాల డివిజన్‌లో డ్రమ్ముల్లో నీరు



క్వాలిటీ కంట్రోల్ డివిజన్ దగ్గర ట్యాంకర్

అధికారుల స్పందన అంతంతే..

పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయమని మున్సిపల్ అధికారుల చుట్టూ తిరుగుతున్నాం. వారి స్పందన అంతంత మాత్రంగానే ఉంది. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

- మల్లికార్జున ఏఈ, మెయింటనెన్స్ సబ్‌డివిజన్

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



నీటి సమస్యను సర్కిల్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతోందని అన్నారు.

లక్ష్మణ్ రావు, సూపరింటెండెంట్, సర్కిల్ 1

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



చెక్కును అందజేస్తున్న అధికారులు

బేతంచెర్ల, మే 4 (ఆంధ్రజ్యోతి): కుక్కల దాడిలో మృతి చెందిన మున్నా కుటుంబానికి రూ. ఐదు లక్షల ఆర్థిక సాయాన్ని డోన్ ఆర్డీవో నరసింహులు అందించారు. బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోని హనుమాన్‌నగర్ కాలనీకి చెందిన సయ్యద్ హుశేన్ బాషా, ఆశాబీ దంపతుల మూడో కుమారుడు సయ్యద్ మొహిద్దీన్ అలియాస్ మున్నా (4) కుక్కల దాడిలో శుక్రవారం సాయంత్రం మృతి చెందిన విషయం విదితమే. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు డోన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. డోన్ ఆర్డీవో నరసింహులు, తహసీల్దార్ ప్రకాష్‌బాబు, ప్రత్యేక అధికారి బషీరున్నీసా భేగం, కమిషనర్ హరిప్రసాద్‌లు బాధిత కుటుంబానికి రూ.5లక్షల చెక్కును అందజేశారు. ఆర్డీవో నరసింహులు మాట్లాడుతూ బాలుడు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది, కాలనీవాసులు ఉన్నారు.

జనగణనతో పాటు కులగణన అభినందనీయం

- ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

డోన్ టౌన్, మే 4 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కులగణన చేయాలన్న కేంద్ర క్యాబినెట్ నిర్ణయం అభినందనీయమని బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేసీ మద్దిలేటి అన్నారు. ఆదివారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన కులాల అభ్యున్నతికి కులగణన ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ కోఆర్డినేటర్ వడ్డె మహారాజ్, మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య, ప్యాపిలి మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదరిశ కోడి అశోక్, టైలర్ నాగార్జున, సోషల్ మీడియా ఆరబోలు వీరేష్ పాల్గొన్నారు.

ఫ్యాన్లు వితరణ

డోన్ టౌన్, మే 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓబులాపురం మిట్ట వద్ద వున్న అవదూత కాశినాయన వృద్ధాశ్రమానికి కర్నూలులో డీఎస్పీగా పని చేస్తున్న సుధాకర్ రెడ్డి మామ బండిఆత్మకూరు మండలం కాకనూరు గ్రామానికి చెందిన బేరెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం మూడు ఫ్యాన్లను ఆశ్రమ కమిటీ సభ్యులు రామాంజనేయులు, సేగు మల్లయ్యకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. మరికొంత మంది దాతలు ముందుకు వచ్చి వృద్ధాశ్రమానికి సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎల్లయ్య, న్యాయవాది నాగభూషణంరెడ్డి ఉన్నారు.

డివైడర్‌ను ఢీకొని లారీ బోల్తా

బనగానపల్లె, మే 4 (ఆంధ్రజ్యోతి): బేతంచెర్ల రహదారిలోని ఎండీహెచ్ ఆస్పత్రి సమీపంలో ఆదివారం తెల్లవారుజామున సిమెంట్ లారీ డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. లారీ ముందరి రెండు టైర్లతో సహా ఊడిపడ్డాయి. అయితే తెల్లవారుజాము కావడం రద్దీ లేక పోవడంతో పెను ప్రమాదమే తప్పింది. గతంలో కూడా ఇక్కడ అనేక ప్రమాదాలు సంభవించాయి. అనవసమైన డివైడర్లను తొలగించి ప్రమాదాలను నివారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అవసరమైన చోట స్పీడు బ్రేకర్లు వేయాలని సంబంధిత అధికారులకు ఎన్నో సార్లు చెప్పినా ఫలితం లేకుండా పోయిందని పట్టణవాసులు వాపోతున్నారు. డివైడర్లు తొలగించి ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బాలిక ఆత్మహత్య

బనగానపల్లె, మే 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పతేనగర్ గ్రామానికి చెందిన మమత(17) అనే బాలిక కడుపునొప్పి భరించలేక విషద్రావణం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ ప్రవీణ్‌కుమార్ ఆదివారం తెలిపారు. కొన్ని నెలలుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడేదన్నారు. ఆదివారం తీవ్రతరం కావడంతో విషద్రావణం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తండ్రి మద్దయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నందివర్గంలో పూర్వ విద్యార్థుల సదస్సు

బనగానపల్లె, మే 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నందివర్గం ఉన్నత పాఠశాల ఆవరణంలో పదోతరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. 1999-2000 పదోతరగతి చదివిన విద్యార్థులు మళ్లీ ఒకచోట చేరి ఆనాటి స్నేహబంధాన్ని, మధుర స్మృతులను స్మరించుకున్నారు. గురువులు పక్కీరెడ్డి, ఎస్‌వి. కృష్ణారెడ్డి, కుమార్‌బాబు, ఓబుళరెడ్డి, కృష్ణమూర్తిరాజు, భాస్కర్‌రెడ్డి, రామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకాగా సత్కరించారు. 85 మంది పూర్వపు విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

నందవరం ఆలయాభివృద్ధికి విరాళం

బనగానపల్లె, మే 4 (ఆంధ్రజ్యోతి): నందవరం చౌడేశ్వరీమాత ఆలయాభివృద్ధికి కొలిమిగుండ్లకు చెందిన కొప్పుల శేషశయనారెడ్డి, కొప్పల రాజేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులు ఆదివారం విరాళం అందించారు. ఆలయాభివృద్ధి కమిటీ చైర్మన్ పీవీ.కుమార్‌రెడ్డికు రూ.30వేల నగదు అందజేశారు.ఈ మొత్తాన్ని ఆలయాభివృద్ధికి వినియోగిస్తామన్నారు.

గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం

బేతంచెర్ల, మే 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులోని మద్దిలేటి నరసింహస్వామి క్షేత్రంలో ఉన్న పెద్ద గుండంలో గల్లంతైన విద్యార్థి మృతదేహం ఆదివారం లభ్యమైంది. శనివారం అంబాపురం గ్రామానికి చెందిన మణిధర్ (14) అనే విద్యార్థి గుండంలో స్నానానికి వెళ్లి గల్లంతైన విషయం తెలిసిందే. దేవస్థానం సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వగా బేతంచెర్ల సీఐ వెంకటేశ్వరరావు గజ ఈతగాళ్లను పిలిపించి గుండంలో గాలింపు చర్యలు చేపట్టారు. డోన్ ఆర్డీవో నరసింహులు, తహసీల్దార్ ప్రకాష్‌బాబు, సీఐ వెంకటేశ్వరరావు, ఆలయ ఈవో రామాంజనేయులు సిబ్బంది అక్కడే ఉండి పర్యవేక్షించారు. పొద్దుపోయిన తర్వాత మణిధర్ మృతదేహాన్ని బయటకు తీశారని సీఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అకాల వర్షంతో తీవ్ర నష్టం



ఎగిరిపోయిన గోడౌన్ రేకులు

ఆళ్లగడ్డ, మే 4 (ఆంధ్రజ్యోతి): ఆళగడ్డలో అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. చేతి కొచ్చిన వరి, మిరప పంటలు ఇంటికి చేరకుండానే వర్షాలకు దెబ్బతింటున్నాయి. బత్తలూరు గ్రామంలోని వెంకటసుబ్బారెడ్డికి చెందిన ఉమామహేశ్వర రూరల్ వేర్‌హౌస్ గోడౌన్ పై కప్పు రేకులు గాలి వానకు లేచి పోయాయి. దీంతో సుమారు రూ 40 లక్షల చేసే వరి, శనగ ధాన్యం తడిసిపోయాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

పట్టుదలకు ప్రతిరూపం భగీరథ మహర్షి

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి
- భగీరథ విగ్రహానికి ప్రత్యేక పూజలు

బనగానపల్లె, మే 4(ఆంధ్రజ్యోతి): భగీరథ మహర్షి పట్టుదలకు ప్రతిరూపమని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. ఆదివారం భగీరథ జయం తిని పురస్కరించుకొని పట్టణంలోని కొత్తబస్టాండు వద్ద ఏర్పాటుచేసిన భగీరథ విగ్రహానికి మంత్రి పూలమాల వేసి ప్రత్యేకపూజలు చేశారు. బనగానపల్లె ఉప్పర సేవాసంఘం ఆధ్వర్యంలో సంఘం నాయకులు మంత్రి బీసీకి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సగరుల కులదైవం భగీరథ మహర్షి జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా జరపాలని ప్రకటించిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు భగీరథ మహర్షికి అధికారికంగా పూజలు చేసినట్లు ఆయన తెలిపారు. మంత్రి బీసీకి నగర ఉప్పర సంఘం నాయకులు భగీరథ మహర్షి జ్ఞాపికను అందజేసి శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సగర ఉప్పరసంఘం నాయకులు భూషన్న, గురప్ప, మహేశ్, నరసింహుడు, మంగం పేట శ్రీను, పండ్లాపురం శ్రీరాములు, కైప సుబ్బారావు, ప్రభాకర్, సాగర్, అధిక సంఖ్యలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

పట్టణంలోని కొండపేటలోని అత్యంత పురాతన ఆలయం కొట్నాల వేం కటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, బీసీ ఇంది రమ్మ దంపతులు భూమి పూజ చేశారు. కొండపేట గ్రామ పెద్దలు, దాతలు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణం తన చేతుల మీదుగా పునః ప్రారంభం కావడం తనకు భగవంతుడు కల్పించిన మహా భాగ్యమన్నారు. పట్టణ ప్రజలకు శ్రీ వెంకటేశ్వ రస్వామి దర్శ నభాగ్యం కల్పించేలా నిర్మాణం శరవేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ శ్రీ ధర్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. బీసీ ఇందిరమ్మ మాట్లాడు తూ వేంకటేశ్వరస్వామి గుడి నిర్మాణం త్వరితగ తిన పూర్తయ్యేలా దేవాదాయశాఖ అధికారులు



వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం భూమి పూజలో పాల్గొన్న మంత్రి బీసీ దంపతులు

చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ శంకర్‌రెడ్డి, టంగుటూరుశ్రీనయ్య, పారిశ్రామిక వేత్తలు సీహెచ్ నాగిరెడ్డి, గాలి మద్దిలేటిరెడ్డి, సర్పంచ్ తులసిరెడ్డి, శ్రీరామ వెంకట సుబ్రమణ్యం, గాధంశెట్టి వేణుగోపాల్, నూకల సుబ్బయ్య, పీఎస్ఎస్ నారాయణ,



భగీరథ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

కూరగాయలశేఖర్, డాక్టర్ సుజాత, కమల్ తేజారెడ్డి, నల్లగట్ల వెంకటేశ్వర్లు, లాయర్ నాగేంద్రారెడ్డి, టీచర్ నాగరాజు, దేవాదాయశాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సతీశ్, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రారెడ్డి, ఈవో బ్రహ్మానందారెడ్డి అధిక సంఖ్యలో భక్తులు, పాల్గొన్నారు.

మంత్రి బీసీతో ఎమ్మెల్యే భేటీ

బనగానపల్లె పట్టణంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డితో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆదివారం భేటీ అయ్యారు. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణంలో కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం నియోజకరవర్గంలో వివిధ రోడ్ల నిర్మాణం, అభివృద్ధి పనులపై మంత్రితో చర్చించారు. నందికొట్కూరు నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

మహా కుంభాభిషేక వజ్రోత్సవం ప్రారంభం

కోవెలకుంట్ల, మే 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి మహాకుంభా భిషేక వజ్రోత్సవం ఆదివారం ఘ నంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు జరిగే ఈవేడుకలకు హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి తీర్థయ మహాస్వామి, పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞ సరస్వతి ఆధ్వ ర్యంలో వేద పండితులు రుద్ర హోమ కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని కన్యకా పరమేశ్వరిమాత ఆలయ నిర్మాణం జరిగి నేటికీ 75వసంతాలు పూర్తయిన సందర్బంగా ఈ వజ్రోత్సవం నిర్వహిస్తున్నట్లు పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు పెండేకంటి సుబ్రహ్మణ్యం, మహిళా మండలి అధ్యక్షులు తెలిపారు. ఈసందర్భంగా అమ్మవారికి మహాకుంభాభిషేకం, చతుశ్శష్టి కళార్చన కార్యక్రమాలను అం గరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 7గంటలకు కాల్వ శివ నాగయ్య ఇంటి వద్ద నుంచి ఆర్యవైశ్య మహిళలు 108 కలశాలతో ఊరే గింపుగా అమ్మవారిశాలకు చేరుకున్నారు. అమ్మవారికి గోపూజ, గణపతి పూజ, గంగానయనం, పంచగవిమేళన, యాగశాల ప్రవేశం తదితర కార్యక్రమాలను చేపట్టారు. మధ్యాహ్నం 12.30కి మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం 5.30 నుంచి రుద్రకమార్చన, కుంకుమార్చన. వేదపండితులచే వేద ఘోష, నగర సంకీర్తన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 8గంటలకు పట్టణంలోని ఐదులాంపుల సెంటరు నుండి మార్కెట్‌యార్డు వరకు శ్రీవారాహి అమ్మవారి ఊరేగింపు కన్నులపండువగా సాగింది. అనంతరం రాత్రి 7గంలకు శ్రీవాసవీ మాత పెనుగొండ క్షేత్ర పీఠాధిపతులు కర్మపూజ్యశ్రీ ప్రజ్ఞానంత సరస్వతి (బాలస్వామీజీ)అధ్యాత్మిక ప్రవచనం నిర్వహించారు.



వాసవీ మాత



బాలస్వామిజీతో అమ్మవారిశాలకు వస్తున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పెండేకంటి ఇతరులు

ఘర్షణలకు పాల్పడితే చర్యలు

ప్యాపిలి, మే 4 (ఆంధ్రజ్యోతి): ఘర్షణలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్‌ఐ నాగార్జున హెచ్చరించారు. ఆదివారం మండలంలోని జలదుర్గం పోలీసు స్టేషన్‌లో రౌడీ షీటర్లకు ఎస్‌ఐ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి ఘర్షణలకు పా ల్పడకుండా ప్రశాంతంగా జీవించాలన్నారు. పేకాట, నాటుసారా అమ్మ కాలు, మట్కా వంటి అసాంఘీక కార్యకలాపాలకు దూరంగా ఉండాల న్నారు. కార్యక్రమంలో హుసేనాపురం, చంద్రపల్లి తదితర గ్రామాల రౌడీ షీటర్లు పాల్గొన్నారు.

శాంతిభద్రతలను కాపాడాలి

ఆళ్లగడ్డ: పట్టణంలో శాంతి భద్రతలను కాపాడాలని సామాజిక కార్యకర్త బీరువాల బాష తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆళ్లగడ్డలో కొన్ని రోజుల నుంచి దౌర్జన్యాలు, దొంగతనాలు పెరిగిపోయాయన్నారు. ప్రతి నిత్యం ప్రజా సంఘాలు, కుల సంఘాలతో ఐక్యంగా ప్రజా పోరాటాలు చేసే తమపైనే దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తమ కుటుంబంపై దాడి చేయడమే కాకుండా ఇంట్లోకి దూరి విలువైన వస్తువులు దొంగలించిన దొంగలపై చర్యలు తీసుకోలేదన్నారు. త్వరలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేస్తామన్నారు. కార్యక్రమంలో అఖిల భారత రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, పల్లె శేఖర్, నూర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

మండుటెండలో గొడుగు సాయం



చాగలమర్రిలో మండుటెండలో గొడుగు సాయంతో ద్విచక్రవాహనంలో వెళ్తున్న దృశ్యం

చాగలమర్రి, మే 4 (ఆంధ్రజ్యోతి): ఎండలు రోజు రోజుకు ముదురుతున్నాయి.. సూర్యుడు ప్రతాపం చూపిస్తున్నాడు.. అలాగని బయటకు రావడం తప్పదు కదా. నంద్యాల జిల్లా గాజులపల్లెకు చెందిన ఓ వాహనదారుడు ఎండ నుంచి కాపాడుకోవడానికి ద్విచక్రవాహనంపై రూ. ఏడు వేలు విలువ చేసే గొడుగును ప్రత్యేకంగా తయారు చేయించుకొని ఎండ నుంచి ఉపశమనం పొందుతున్నాడు. చాగలమర్రి ప్రధాన రహదారి సమీపంలో ఆదివారం కనిపించిన ఈ దృశ్యాన్ని 'ఆంధ్రజ్యోతి' క్లిక్‌మన్పించింది.

మడకశిర ఎమ్మెల్యేను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కొలిమిగుండ్ల, మే 4 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్‌రాజును కలిశారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకులు గోపాల్‌గారి దస్తగిరి ఆధ్వర్యంలో అనంతపురంలో ఎమ్మెల్యేను కలిసి అభినందించారు. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడంపై ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఎమ్మార్పీఎస్ పోరాటంలో ఎమ్మెల్యే రాజుతో కలసి పని చేసిన రోజులను గోపాల్‌రాజు గారి దస్తగిరి గుర్తు చేసుకున్నారు. సీఎం చంద్రబాబునాయుడుకు ఎమ్మార్పీఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

కొలిమిగుండ్ల, మే 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం తహసీల్దారు కార్యాలయం ఆవరణంలో కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కంటి వైద్య సహాయ నిపుణులు పులిపాటి గోపాల్ ఆదివారం తెలిపారు. కంటివైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కడప పుష్పగిరి కంటి వైద్యశాలకు తీసుకువెళ్లి ఆపరేషన్లు చేయిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి: ఎస్‌ఐ

ఉయ్యాలవాడ, మే 4(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు సూచించారు. ఆదివారం గోవిందపల్లెలో పర్యటించారు. ప్రజలతో ఆయన మాట్లాడారు. గ్రామంలో తిరిగే అపరిచిత వ్యక్తులపై జాగ్రత్తగా ఉండి, వారి సమాచారం తమకు అందించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెంట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు.

చల్లచల్లగా.. తాటి ముంజల్

- పెరిగిన గిరాకీ
- డజను రూ.100 నుంచి రూ.120 వరకు ధరలు
- ఆసక్తి చూపుతున్న ప్రజలు
- ఉపాధి పొందుతున్న చిరు వ్యాపారులు
- ఎన్నో ప్రయోజనాలు అంటున్న ఆరోగ్య నిపుణులు

కొలిమిగుండ్ల, మే 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు ఎండల నుంచి ఉపశమనం పొందడానికి వివిధ మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇందులో భాగంగా వేసవిలో మాత్రమే లభించే తాటి ముంజలను తినడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా తాటి ముంజలకు పెద్దఎత్తున గిరాకీ ఏర్పడింది. వేసవిలో చల్లచల్లగా.. తియ్యతియ్యగా నోరూరించేలా ఉండే తాటి ముంజలను చిన్న పిల్లలనుంచి ముదుసళ్ల వరకు ప్రతిఒక్కరూ తినడానికి ఇష్టపడతారు. దీంతో తాటి ముంజల ధరలు మండిపోతున్నాయి. గతంలో డజను రూ.50, 60 పలికేవి. ప్రస్తుతం మార్కెట్లో డజను రూ.100, 120, 150 వరకు విక్రయిస్తున్నారు. దీంతో వినియోగదారులు తాటి ముంజలు కొనలేకపోతున్నామని వాపోతున్నారు. చిన్నచిన్న పల్లెల నుంచి, పెద్దపెద్ద పట్టణాల వరకు తాటి ముంజల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా మారింది. కాగా చిరు వ్యాపారులకు ఇది ఎంతగానో ఉపాధి కల్పిస్తోంది.



నోరూరించే తాటి ముంజలు

తాటి ముంజలతో కలిగే ప్రయోజనాలు

వేసవి కాలంలో తాటి ముంజలు తినడంతో అనేక ప్రయోజనాలున్నాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇవి మనిషిలో రక్తహీనత నివారణకు దోహదపడుతాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెరను సమతుల్యం చేస్తాయి. తాటి ముంజల్లో విటమిన్-బీ, క్యాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మనిషిలో చెడు కొలస్ట్రాల్ తొలగించి, బరువు తగ్గడానికి ఎంతగానో ఉపకరిస్తాయని పేర్కొంటున్నారు.

గరుడ వాహనంపై జ్వాలా నృసింహస్వామి



ఉత్సవమూర్తుల ఊరేగింపులో అర్చకులు

ఆళ్లగడ్డ, మే 4 (ఆంధ్రజ్యోతి): ఎగువ అహోబిలంలో వైశాఖ మాస నృసింహ జయంతి మహోత్సవంలో భాగంగా నృసింహస్వామి యోగానంద గరుడ వాహనంలో కొలువైయ్యారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తులైన శ్రీదేవి, భూదేవి సమేత జ్వాలా నృసింహస్వామిని పంచామృతాలతో అభిషేకించారు. సర్వాంగ సుందరంగా అలంకరించి పల్లకిలో మాడా వీధుల్లో గుండా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమాలకు వెంకటగిరికి చెందిన ఎన్ కిరణ్ కుమార్, భద్రాచలానికి చెందిన నృసింహ సేవా వాహిని, ఆళ్లగడ్డకు చెందిన నరసింహారెడ్డి ఉభయదారులుగా వ్యవహరించారు.

నూతన భవనంలోకి మార్చాలి: సీపీఎం

డోన్ రూరల్, మే 4 (ఆంధ్రజ్యోతి): సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చాలని సీపీఎం పట్టణ, మండల కార్యదర్శులు కోయలకొండ నాగరాజు, నక్కి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుతం కోర్టు రోడ్డులో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భద్రత కొరవడిందని ఆందోళన వ్యక్తం చేశారు. షాదీఖానా సమీపంలో నిర్మించిన నూతన భవనంలో మార్చాలని కోరారు. సమావేశంలో సీపీఎం అనుబంధ సంఘాల నాయకులు కొండయ్య, ఏవీ భాస్కర్ రెడ్డి, శివరాం, నాగమద్దయ్య, చిన్న రెహిమాన్ పాల్గొన్నారు.

'టీడీపీతోనే బీసీల సంక్షేమం'

చాగలమర్రి, మే 4 (ఆంధ్రజ్యోతి): టీడీపీతోనే బీసీల సంక్షేమం అని బీసీ సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక బీసీ సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. బీసీలకు ఆదరణ పనిముట్లు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో బీసీ సంఘ నాయకులు రామతీర్థం, పీరయ్య, సుబ్బరాయుడు, సిద్ధయ్య, లాలయ్య, చిన్నకృష్ణయ్య పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చాగలమర్రి, మే 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శెట్టివీడు గ్రామ సమీపంలో అభయ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్‌ఐ సురేష్ ఆదివారం ప్రారంభించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్వాహకులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నర్సయ్య, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న పీఠాధిపతి అభినవ శంకరానందస్వామి

చాగలమర్రి, మే 4 (ఆంధ్రజ్యోతి): ధ్యానం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పీఠాధిపతి అభినవ శంకరానందస్వామి అన్నారు. ఆదివారం స్థానిక పాత శివాలయంలో భగవద్గీత పారాయణం, ప్రవచన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ధర్మప్రచారం అందరి బాధ్యత అన్నారు. దైవమార్గంలో నడవాలని అన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఎస్ ఎస్ఎఫ్ సభ్యుడు, హిందూసంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

7న వాసవీమాత జయంతి

చాగలమర్రి, మే 4 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో 7న వాసవీమాత జయంతిని నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త లక్ష్మణబాబు, అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆదివారం తెలిపారు. అమ్మవారి జయంతి సందర్భంగా వాసవీమాత పతాకావిష్కరణ, గణపతి పూజ, మహన్యాస రుద్రాభిషేకం, వాసవీ మహిళలచే లక్ష కుంకుమార్చన నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

- రేపు సాయి పాదుకల పల్లకీ సేవ

చాగలమర్రి గ్రామంలో షిరిడీ సాయిబాబా ధరించిన పాదుకల పల్లకీ సేవ మంగళవారం జరుగుతుందని నిర్వాహకులు సుబ్బారావు నాగభూషణం ఆదివారం తెలిపారు. ఒంగోలు మాస్టారు భరద్వాజ సంస్థానం నుంచి చాగలమర్రికి సాయి పాదుకలు తీసుకొచ్చి ఊరేగింపు చేయడం జరుగుతుందని అన్నారు. కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి గ్రామోత్సవంతో సాయి మందిరం చేరుకొని పాదుకలకు ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. భక్తులు పాల్గొని పాదుకల దర్శనం చేసుకోవాలని కోరారు.

శిక్షణను వినియోగించుకోవాలి

చాగలమర్రి, మే 4 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలో గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా శిబిరాన్ని వినియోగించుకోవాలని తల్లిదండ్రులను గ్రంథాలయ అధికారి రామచంద్రుడు కోరారు. ఆదివారం గ్రంథాలయంలో విద్యార్థులతో పుస్తక పఠనం చేశారు. వేసవి శిక్షణా తరగతులను జూన్ 6 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసాద్, కాంతారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కల్వర్టు

రుద్రవరం, మే 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కె.కొత్తూరు గ్రామ సమీపంలో కల్వర్టు కూలి ప్రమాదకరంగా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులకు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదు. ఆదమరిస్తే ప్రమాదం బారిన పడాల్సి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

రుద్రవరం, మే 4 (ఆంధ్రజ్యోతి) : ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడిందన్నారు. మే 22న చివరి తేదీ అన్నారు. పదోతరగతి అర్హత ఉన్న విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పదోతరగతి పాసైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓబీసీ విద్యార్థులు 200, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 150 రూపాయలు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

రుద్రవరం, మే 4(ఆంధ్రజ్యోతి): మండలంలో గ్రామదేవతలకు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. యల్లావత్తుల, చిన్నకంబలూరు, కొండమాయపల్లె, రుద్రవరం గ్రామాల్లో మారెమ్మ, పెద్దమ్మ, సుంకులమ్మ అమ్మవార్లకు మహిళలు బోనాలు, చీరలు సమర్పించి పూజలు చేశారు.

లింగమయ్యకు ప్రత్యేక పూజలు

మండలంలోని ముత్తలూరు సమీపంలో లింగమయ్యస్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు అభిషేకం చేసి పూజలు ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.